

RNI No: APTEL/2021/80174

# మన జనప్రగతి

జనం కోసం. అక్షర ప్రగతి..

తెలుగు దినపత్రిక

www.manajanapragathi.com

managanapragthi@gmail.com

సంపుటి : 07 | సంచిక : 56 | పేజీలు : 08 | వెల : రూ. 2/ | 25-03-2024 | వైయస్ఆర్ కడప జిల్లా

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


ఉగ్రదాడిపై...

## పుతిన్ మాస్ వార్నింగ్..

### దోషులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు..!



న్యూ ఢిల్లీ మన జనప్రగతి మార్చి 24:- తాజాగా మాస్కోలో జరిగిన దాడికి సంబంధించి రష్యా దేశాధ్యక్షుడు పుతిన్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ దాడికి కారణమైన ఎవరిని కూడా వదిలి పెట్టేది లేదంటూ ఆయన స్పష్టం చేశారు. దాడికి పాల్పడిన వారికి కఠిన చర్యలు తప్పవని జాతిని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఉగ్రదాడలో రక్తపాతం ఏరులైపారింది. అనేకమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. నేడు మార్చి 24 న రష్యా దేశవ్యాప్తంగా సంతాప దినంగా ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు. తాజా ఉగ్రదాడి దృష్టి దేశవ్యాప్తంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ దాడులకు సంబంధించి ప్రత్యక్షతంగా కాల్పుల్లో పాల్గొన్న నలుగురితో పాటు., మరో పదకొండు మంది నేరస్తులను భద్రత వలయాలు అదుపులోకి తీసుకున్నాయి. అయితే ఈ పేలులకు ఉక్రయన్ తో సంబంధాలు ఉన్నట్లు సమాచారం అందినట్లు పుతిన్ తెలిపారు. ముఖ్యంగా ఈ దాడికి ఎవరైనా కారుకుల అవ్వచ్చు వారిని మాత్రం వదిలిపెట్టే ప్రసక్తే లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరికలు జారీ చేశారు పుతిన్. ఉక్రెయిన్ తో ముష్కరులకు సంబంధాలు ఉన్నాయని ఈ దాడి జరిగిన తర్వాత ఆ దేశం వైపు వారు వెళ్లేందుకు ప్రయత్నించాలని రష్యా దేశభద్రత అధికారులు తెలిపారు. అయితే ఈ విషయంపై తాజాగా ఉక్రెయిన్ ప్రభుత్వం మాట్లాడుతూ.. తమకేమీ ఇందులో సంబంధం లేదని ఖండించింది. అయితే ఇప్పటివరకు రష్యా ఉక్రెయిన్ యుద్ధానికి ఈ ఘటనతో సంబంధం ఉన్నట్లు ఎటువంటి ఆధారాలు లభించలేదు. అయితే ఈ దాడికి కారణం తామే అని ఇస్లామిక్ స్టేట్ ఇదివరకే ప్రకటించింది. ఈ దారుణ ఉగ్ర ఘటనలో 133 కి మృతుల సంఖ్య పెరిగింది.

డ్రగ్ కంటైనర్ కేసు విచారణలో

## సీబీఐకి కొత్త డౌట్స్..




విజయవాడ మన జనప్రగతి మార్చి 24:- విశాఖపట్నం డ్రగ్ కంటైనర్ కేసు విచారణలో సీబీఐ అధికారులకి కొత్త డౌట్స్ వస్తున్నాయి. నాలుగు రోజుల విచారణలో కీలక ఆధారాలు లభ్యం అయ్యాయి. ఆరు రకాల నిషేధిత సింథటిక్ డ్రగ్స్ అవశేషాలు గుర్తించారు. డ్రై ఈస్ట్‌తో కలిపి రవాణా చేసిన మాదకద్రవ్యాలు సుమారు 2500 కేజీల వరకు వుండే అవకాశం ఉంది. న్యాయమూర్తి సమక్షంలో శాంపిల్స్ సేకరించిన తర్వాత మరొక కంటైనర్ లోకి మార్చి సీబీఐ ప్రత్యేక సీల్ వేసింది. ప్రస్తుతం కంటైనర్ టెర్మినల్ లోని ఎగ్జామినేషన్ పాయింట్ లో భద్రపరచి శాంపిల్స్ ను ఢిల్లీలోని ఫోరెన్సిక్ ల్యాబ్ కు తరలించారు.. కంటైనర్ ను అల్ వెదర్ ప్రూఫ్- అన్ని రకాల వాతావరణాలను తట్టుకునే ప్రాంతంలో భద్రపరచాలని నిర్ణయం తీసుకుంది. కాగా, డ్రగ్స్ అవశేషాలు వాతావరణ ప్రభావానికి దెబ్బ తినకుండా సీబీఐ జాగ్రత్తలు తీసుకుంటుంది. మరో రెండు రోజుల్లో ఫోరెన్సిక్ ల్యాబ్ నుంచి నివేదిక తర్వాత తదుపరి చర్యలు తీసుకునేందుకు సీబీఐ చూస్తుంది. వరుసగా ఐదవ రోజు విచారణ కొనసాగనుంది. అయితే, డ్రగ్స్ కంటైనర్ -2లో

## జైలు నుంచే సీఎం పాలన..

### తొలి ఉత్తర్వులు వెలువరించి కేజ్రీవాల్



న్యూ ఢిల్లీ మన జనప్రగతి మార్చి 24:- మద్యం పాలసీ కేసులో అరెస్టయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్.. జైలు నుంచే పాలన సాగిస్తారని ఆప్ ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో గత మూడు రోజులుగా ఈడీ కస్టడీలో ఉన్న ఆయన.. జైలు నుంచే బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆదివారంతొలి ఉత్తర్వును సీఎం వెలువరించారు. ఢిల్లీలో తాగునీటి సరఫరాకు సంబంధించిన ఈ ఉత్తర్వును నీటి వనరులశాఖ మంత్రి అతీషికి కేజ్రీవాల్ పంపారు. సీఎం నుంచి నోట్ వచ్చిన కాసేపటికే మంత్రి అతీషి మీడియా సమావేశం ఏర్పాటుచేసి.. బహిర్గతం చేశారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు భావోద్వేగానికి గురయ్యారు. "ఈడీ కస్టడీలో ఉన్నప్పటికీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ నగరంలోని నీటి సరఫరాపై ఆరా తీశారు. కొన్ని ప్రాంతాల్లో సమస్య ఉందని తెలుసుకుని అందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేశారు.. ఏయే ప్రాంతాల్లో అయితే సమస్య ఉందో అక్కడ సరిపడా వాటర్ ట్యాంక్‌లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా ఆయన తన గురించి ఆలోచించడంలేదు.. ఢిల్లీ ప్రజల సమస్యల గురించే ఆరా తీస్తున్నారు. ఆయనను అరెస్ట్ చేసినంత మాత్రాన ఢిల్లీ అభివృద్ధిని ఎవరూ ఆపలేరు" అని అతిషి కన్నీళ్లు పెట్టుకున్నారు. 'వేసవి వచ్చేసింది... -2లో

## అమెరికాలో మరో విషాదం..

### రోడ్డు ప్రమాదంలో భారత యువతి మృతి



న్యూ ఢిల్లీ మన జనప్రగతి మార్చి 24:- విదేశాల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులు పలు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల భారతీయ విద్యార్థులు పలు ప్రమాదాల బారిన పడటం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా మరో ఇండియన్ అమ్మాయి చనిపోయింది. అమెరికాలోని పెన్సిల్వేనియా రాష్ట్రంలో జరిగిన కారు ప్రమాదం జరిగింది. అర్షియా జోషి (24) అనే భారతీయ యువతి మృతి చెందింది. ఆమె డెడ్ బాడీని వీలైనంత త్వరగా భారత్‌కు తరలించేందుకు అన్ని విధాలా సహకరిస్తామని న్యూయార్క్ లోని భారత కాన్సులేట్ తెలిపిందిమార్చి 21న పెన్సిల్వేనియాలో జరిగిన ఘోర కారు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినట్టు, ప్రొఫెషనల్ అర్షియా జోషి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని న్యూయార్క్లోని భారత కాన్సులేట్ జనరల్ ఆదివారం ఉదయం ట్వీట్ చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరలంటూ స్పందించింది. ఆమె డెడ్ బాడీని వీలైనంత త్వరగా ఇండియాకు తరలించేందుకు అన్ని విధాలా సహకరిస్తామని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ, వాషింగ్టన్ డీసీలోని భారత రాయబార కార్యాలయం, కాన్సులర్, పాస్పోర్ట్, వీసా (సీపీవీ) విభాగాన్ని ట్యాగ్ చేస్తూ ట్వీట్ చేసింది. కాగా అర్షియా జోషి గత ఏడాది గ్రాడ్యుయేషన్ పూర్తి చేసినట్లు తెలిపింది. అయితే సంక్షోభ పరిస్థితుల్లో విదేశాల్లో నివసిస్తున్న ప్రజలకు సహాయం చేసే అమెరికాకు చెందిన స్వచ్ఛంద సంస్థ టీమ్ ఎయిడ్ జోషి పార్థివదేహాన్ని ఢిల్లీలోని ఆమె కుటుంబానికి పంపడానికి సహాయం చేస్తోంది.

కేజ్రీవాల్ అరెస్టుకు నిరసనగా...

## మార్చి 31న ఇండియా కూటమి మెగా ర్యాలీ



న్యూ ఢిల్లీ మన జనప్రగతి మార్చి 24:-ఢిల్లీ లిక్కర్ స్కాములో సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ని ఈడీ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఆయన అరెస్టును కాంగ్రెస్, టీఎంసీలతో పాటు ఇండియా కూటమిలోని అన్ని పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ప్రజాస్వామ్యాన్ని కేంద్రంలోని బీజేపీ ఖూనీ చేస్తుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈడీ, సీబీఐ, ఐటీల వంటి కేంద్ర సంస్థల్ని బీజేపీ దుర్వినియోగం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ముందు కేంద్ర ఏజెన్సీలతో ప్రతిపక్ష నేతల్ని భయభ్రాంతులకు గురిచేస్తుందని ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్ అరెస్టును నిరసిస్తూ.. మార్చి 31న ఢిల్లీలోని రామ్ లీలా మైదాన్‌లో ఇండియా కూటమి భారీ ర్యాలీకి పిలుపునిచ్చింది. మార్చి 21న ఈడీ అరవింద్ కేజ్రీవాల్‌ని అరెస్ట్ చేయగా.. రోస్ ఎవెన్యూ కోర్టు అతనికి మార్చి 28 వరకు ఈడీ కస్టడీకి ఇచ్చింది. ఈ రోజు విలేకరుల సమావేశంలో ఇండియా కూటమి మిత్రపక్షాలైన ఆప్, కాంగ్రెస్ ఈ విషయాన్ని ప్రకటించాయి. "ప్రజాస్వామ్యం, దేశం ప్రమాదంలో ఉంది. దేశ ప్రయోజనాలను, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి అన్ని ప్రతిపక్ష పార్టీలు మహార్యాలీని నిర్వహిస్తాము" అని ఆప్ నేత గోపాల్ రాయ్ అన్నారు. దేశంలో నియంతృత్వాన్ని అనుసరించి ప్రజాస్వామ్యాన్ని అంతం చేస్తూ ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ని అరెస్ట్ చేశారని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ప్రేమించే, గౌరవించే ప్రతి వ్యక్తిలోనూ కోపం ఉందని, ప్రతీ ప్రతిపక్ష నాయకుడిపై నకిలీ కేసులు పెట్టడానికి ప్రధాని మోడీ ఒక్కొక్కటిగా ఏజెన్సీలను దుర్వినియోగం చేస్తున్నారని ఆప్ నేత మండిపడ్డారు.

క్యూఆర్ కోడ్ స్కాన్‌తో...

## ట్రైన్ టికెట్లు..



హైదరాబాద్ మన జనప్రగతి మార్చి 24:- తాజాగా రైల్వే శాఖ సరికొత్త సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందులో భాగంగానే ప్రయాణికులు క్యూఆర్ కోడ్ ద్వారా ప్రయాణ టికెట్లను కొనుగోలు చేసుకోవచ్చు. ఈ నిబంధనలో టికెట్ కౌంటర్ దగ్గర టికెట్ కోసం క్యూలో నిలబడాల్సిన సమయం తగ్గనుంది. ఈ విషయానికి సంబంధించి పూర్తి వివరాలు చూస్తే.. తాజాగా దక్షిణ మధ్య రైల్వే తన రైలు ప్రయాణకుల కోసం క్యూఆర్ కోడ్ ఉపయోగించి సాధారణ రైల్వే టికెట్లను బుక్ చేసుకునే సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందులో భాగంగానే మొదటగా ఫస్ట్ ఫేస్‌లో భాగంగా -2లో

# విశాఖ డ్రగ్స్ అక్రమ రవాణా..

## మత్స్య ఎగుమతులకు తీవ్ర విఘాతం



విశాఖపట్నం మన జన ప్రగతి మార్చి 24:- విశాఖపట్నంలో డ్రగ్స్ అక్రమ రవాణాపై విశాఖ మెకనైజ్డ్ బోట్ ఆపరేటర్స్ అసోషియేషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. సంధ్య ఆక్వా ఎక్స్ పోర్ట్ ఎఫెక్ట్ తో మత్స్య ఎగుమతులకు తీవ్ర విఘాతం కలుగుతోంది అని ఆవేదన వ్యక్తం చేసింది. ఇతర దేశాలకు ఎగుమతి అయ్యే ఉత్పత్తులపై నిషేధం విధించే ప్రమాదం ఏర్పడింది అని పేర్కొన్నారు. ఇప్పటికే విదేశాల్లో ఏపీ ఎగుమతులను అనుమానిస్తున్నారు అని వారు తెలిపారు. డ్రగ్ డీల్ తర్వాత ఆక్వా పరిశ్రమకు నష్టం జరిగే అవకాశం ఏర్పడింది అని మెకనైజ్డ్ ఆపరేటర్స్ అసోషియేషన్ పేర్కొనింది. సంధ్య ఆక్వా సహా అనుబంధ కంపెనీల లైసెన్సులు రద్దు చేయాలని ఎంపెడాకు ఫిర్యాదు చేస్తామని విశాఖ మెకనైజ్డ్ బోట్ ఆపరేటర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు జానకి రామ్ వెల్లడించారు డ్రగ్స్ దిగుమతి కేసులో విశాఖ కంటైనర్ టెర్మినల్ ను సీబీఐ తన విచారణ పరిధిలోకి తీసుకుని దర్యాప్తు చేయాలి అని విశాఖ మెకనైజ్డ్ బోట్ ఆపరేటర్స్ అసోషియేషన్ తెలిపింది. ప్రైవేట్ కంటైనర్ పోర్టు కావడంతో ఇష్టారాజ్యం నడుస్తోంది.. మత్స్యకారుల భూములతో నిర్మించిన కంటైనర్ టెర్మినల్ అక్రమ వ్యాపారాలకు అడ్డంగా మారిందని అర్థం అవుతోంది.. తక్షణం ను వైజాగ్ పోర్ట్ ట్రస్ట్ స్వాధీనం చేసుకోవాలి అని వారు డిమాండ్ చేశారు. కస్టమ్స్ అధికారుల వైఫల్యం కారణంగానే విశాఖకు డ్రగ్స్ లాంటి ప్రమాదకరమైన పదార్థాలు బయటకు వస్తున్నాయని విశాఖ మెకనైజ్డ్ బోట్ ఆపరేటర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు జానకి రామ్ కోరారు.

# బీజేపీలోకి భారత వాయుసేన మాజీ చీఫ్ ఆర్కేఎస్ భదౌరియా



న్యూ ఢిల్లీ మన జనప్రగతి మార్చి 24:- లోక్ సభ ఎన్నికల ముందు బీజేపీలోకి వలసలు పెరుగుతున్నాయి. ఇప్పటికే పలు ప్రతిపక్ష పార్టీల నుంచి బీజేపీకిలో చేరుతున్నారు. తాజాగా భారత వాయుసేన మాజీ చీఫ్ ఆర్కేఎస్ భదౌరియా ఆదివారం బీజేపీలోకి చేరారు. కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్, బీజేపీ ప్రధాని కార్యదర్శి వినోద్ తావ్డే సమక్షంలో పార్టీలో చేశారు. భారతదేశ వైమానిక (ఐఎఎఫ్)లో భదౌరియాలో సుదీర్ఘ సేవలందించారని ఆయన కొనియాడరు. భదౌరియా దాదాపుగా 40 ఏళ్ల ఏఐఎఫ్‌లో సేవలందించారని, ప్రధాని నరేంద్రమోడీ ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమానికి సహకరించారని బీజేపీ నేత చెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీజేపీలోకి ఆయన చేరిక ఆసక్తికరంగా మారింది. ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన భదౌరియా ఎన్నికల బరిలో నిలుస్తారని సమాచారం. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఉత్తర్ ప్రదేశ్ లోని పలు స్థానాలకు బీజేపీ ఇంకా అభ్యర్థులను ప్రకటించలేదు. యూపీలోని ఏదో స్థానం నుంచి భదౌరియా ఎంపీగా పోటీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు ఏడు విడతల్లో సార్వత్రిక ఎన్నికలు జరగబోతున్నాయి.

## జైలు నుంచే సీఎం పాలన..

(మొదటిపేజీ తరువాయి)

కాబట్టి దయచేసి నీటి కొరతను ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో తగినన్ని ట్యాంకర్లను ఉండేలా చూసుకోండి... ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర అధికారులకు ఆదేశాలు ఇవ్వండి.. ప్రజల సమస్యలకు తక్షణమే సరైన పరిష్కారం చూపాలి.. అవసరమైతే దయచేసి లెఫ్టినెంట్ గవర్నర్ నుంచి సహాయం తీసుకోండి. ఆయన మీకు తప్పకుండా సహాయం చేస్తాడు' అని కేజ్రీవాల్ తన లేఖలో పేర్కొన్నారు. అరెస్టు చేసినా కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని ఆప్ స్పష్టం చేసింది. ఏ చట్టం ఆయన్ను అడ్డుకోనప్పటికీ, జైలు నిబంధనలు ఇబ్బందికరంగా మారాయి. ఢిల్లీలోని తీహార్ జైలు మాజీ న్యాయ అధికారి మాట్లాడుతూ.. ఒక ఖైదీ వారానికి రెండు సమావేశాలు మాత్రమే నిర్వహించగలడు.. జైలు నుంచి ప్రభుత్వాన్ని నడపటం ప్రభావవంతంగా ఉండదు. జైలు నిబంధనలు మీరు వారానికి రెండుసార్లు మాత్రమే మీ కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా సహచరులను కలుసుకోవచ్చని పేర్కొంటున్నాయి... కాబట్టి ఈ ఆంక్షలతో ఆయన పాలన చేయడం అంత సులభం కాదు' అని చెప్పారు. అయితే, ఒక మార్గం ఉంది. కేజ్రీవాల్‌ను గృహనిర్బంధంలో ఉంచడానికి అధికారులను కోరితే ముఖ్యమంత్రిగా కొనసాగవచ్చు. అయితే దీనికి లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఆమోదం అవసరం అని తెలిపారు. అంతేకాదు, ఏదైనా భవనాన్ని జైలుగా ప్రకటించే అధికారం జైలు యంత్రాంగానికి లేదన్నారు.

## డ్రగ్ కంటైనర్ కేసు విచారణలో

(మొదటిపేజీ తరువాయి)

కేసులో సీబీఐ విచారణ పరిధిని విస్తరిస్తుంది. విశాఖ పోర్టులో కస్టమ్స్ అధికారుల కార్యకలాపాలపై ఫోకస్ పెట్టింది. డ్రగ్ కంటైనర్ తనిఖీలకు వచ్చిన సీబీఐకి తొలుత ఆశించిన సహకారం లభించ లేదని సమాచారం.. పోర్ట్ నుంచి %జఖీూ%కు వెళ్లే కంటైనర్ల తనిఖీలకు అనుసరించే విధానంపై అధికారులు ఆరా తీస్తున్నారు. కస్టమ్స్ పని తీరులో లోపాలు నిర్ధారణ జరిగితే ప్రత్యేకంగా ప్రస్తావించే అవకాశం ఉంది. ఇటీవల పెద్ద ఎత్తున విశాఖ నగరంలో పట్టుబడ్డ ఈ సిగరెట్స్.. పకడ్బందీ సమాచారంతో టాయిస్ షాపుల్లో వున్న నిషేధిత సిగరెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ- సిగరెట్లు కూడా పోర్టు నుంచే బయటకు వచ్చినట్టు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కస్టమ్స్ పరిధిని దాటి నిషేధిత సిగరెట్లు బయటకు రావడం.. ఇప్పుడు డ్రగ్ కంటైనర్ పట్టుబడటంపై సీబీఐ అధికారులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## క్యూఆర్ కోడ్ స్కాన్‌తో...

(మొదటిపేజీ తరువాయి)

సికింద్రాబాద్ డివిజన్ లో ఉన్న 14 స్టేషన్లో ఉన్న 31 కౌంటర్ల వద్ద ఈ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ సదుపాయాన్ని ముఖ్యంగా డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించే విధంగా రైల్వేశాఖ అడగులు వేసింది. జనరల్ బుకింగ్ కౌంటర్‌లో ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి సెకన్లలోనే ట్రైన్ టికెట్ పొందేల అధికారులు చర్యలు చేపట్టారుఇకపోతే టికెట్ తీసుకొనే సమయంలో బాగా ఎదుర్కొనే సమస్య చిల్లర. ముఖ్యంగా ఈ చిల్లర సమస్యలకు చెక్ పడేటట్లుగా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. సికింద్రాబాద్ పరిధిలోని.. సికింద్రాబాద్, హైదరాబాద్, కాజీపేట, వరంగల్, బేగంపేట, మంచిర్యాల, లింగంపల్లి, హైటెక్ సిటీ, జేమ్స్ స్ట్రీట్, మహబూబాబాద్, బెల్లంపల్లి, ఫతేనగర్ బ్రిడ్జ్, సిర్పూర్ కాగజ్ నగర్, వికారాబాద్ స్టేషన్లో ఈ సేవలను మొదలు పెట్టింది రైల్వే శాఖ. ఇకపోతే ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే జనరల్ బుకింగ్ కౌంటర్లలో మాత్రమే క్యూఆర్ కోడ్ సంబంధిత అన్ రిజర్వేషన్ సీట్లను కొనుగోలు చేసే విధంగా ఉందని ధికారులు తెలియజేశారు.

## 28న టీడీపీ అధినేత చంద్రబాబు అనంత పర్యటన



అనంతపురం బ్యూరో మన జనప్రగతి మర్చి24:- ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా తెదేపా అధినేత చంద్రబాబు రాష్ట్రంలోని 10 పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని 17 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రజాగళం, బహిరంగసభలు నిర్వహించనున్నారు. మేరకు పర్యటన కార్యక్రమాలు ఖరారయ్యాయి. ఈనెల 27న జోన్-4లో మదనపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో బహిరంగ సభ ముగించుకుని, 28న ఉమ్మడి అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు. హిందూపురం పార్లమెంటు పరిధిలోని కదిరిలో ప్రజాగళం, రాప్తాడు, శింగనమల నియోజకవర్గాల్లో బహిరంగ సభల్లో నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# మ్యాట్రిమోనీ వేదికగా అమ్మాయిలకు వల

## నిత్య పెళ్లికొడుకు అరెస్ట్



విజయవాడ మన జనప్రగతి మార్చి 24:- ఇటీవల కాలంలో రకరకాల మోసాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈజీ మనీకి అలవాటుపడిన కొందరు మోసాల బాట పడుతున్నారు. అమాయకులే టార్గెట్‌గా బుట్టలో వేసుకొని మోసం చేస్తున్నారు. తాజాగా.. జల్సాలకు అలవాటుపడిన ఓ వ్యక్తి.. నిత్య పెళ్లి కొడుకులా మారాడు. మ్యాట్రిమోనీ వేదికల ద్వారా యువతుల్ని ట్రాప్ చేసి మోసం చేస్తున్నాడు. ఓ యువతికి దగ్గరై రూ. 70 లక్షలు కొట్టేశాడు. అప్పులు చేయడంతోపాటు బ్యాంకు రుణం, బంగారం తాకట్టుపెట్టి మరీ ఈ సొమ్ము అప్పగించింది. వివరాల్లోకి వెళితే.. ఏపీ లోని కృష్ణా జిల్లాకు చెందిన ద్రోణాదుల రాజేష్ (40) ఆన్‌లైన్ ట్రేడింగ్ చేసేవాడు. ట్రేడింగ్‌లో నష్టాలు రావటంతో ఈజీగా డబ్బు సంపాదించేందుకు స్కెచ్ వేశాడు. మ్యాట్రిమోనీ సైట్ ద్వారా యువతుల్ని మోసగించాలని నిర్ణయించుకుని.. తెలుగు మ్యాట్రిమోనీ వెబ్‌సైట్లలో పెళ్లి సంబంధాల కోసం సంప్రదించేవాడు. ఎవరైనా సంప్రదిస్తే.. వారితో మాట కలిపి కొన్నాళ్లు స్నేహం చేశాక మోసం మొదలుపెడతాడు. తాను ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నానని.. ఈ కష్టాలు తొలగిపోతే పెళ్లికి చేసుకుంటానని వారిని నమ్మించేవాడు. అతడి మాటలు నమ్మిన యువతులు బాధితుడికి డబ్బు చెల్లించి మోసపోతారు. హైదరాబాద్ నగరానికి చెందిన ఓ యువతిని మ్యాట్రిమోనీ వెబ్‌సైట్ ద్వారా సంప్రదించాడు రాజేష్. తాను ఆర్థిక సమస్యల్లో చిక్కుకున్నానని.. పెళ్లికి ముందు సాయం కావాలని ఆమెను కోరాడు. అతని మాటలు నమ్మిన యువతి గతేడాది ఏప్రిల్‌లో రూ. 2 లక్షలు ఇచ్చింది. తర్వాత ఆమెను నేరుగా కలిసి డబ్బు సాయం చేస్తే అంతా చక్కదిద్దుకుని పెళ్లి చేసుకుంటానని.. అప్పు తర్వాత చెల్లిస్తానని కట్టుకథలు చెప్పాడు. నిజమేనని భావించి అప్పు చేసి కొంత మొత్తం ఇచ్చింది. అవి చాలవని ఇంకా కావాలని చెప్పడంతో ఆమె పేరుతో బ్యాంకు నుంచి ఇంటి రుణం, బంగారు నగల్ని తాకట్టుపెట్టి, ప్రైవేటు రుణ సంస్థల నుంచి వ్యక్తిగత రుణం తీసుకుని మొత్తంగా రూ. 70 లక్షలు అతడి చేతిలో పెట్టింది. ఈ సొమ్మంతా వసూలు చేసిన నిందితుడు.. తర్వాత తాను పెళ్లి చేసుకోలేనని మొహం చాటేశాడు. దీంతో తన డబ్బు తిరిగి ఇవ్వాలని యువతి చెప్పినా పట్టించుకోలేదు. మోసపోయానని గ్రహించిన యువతి పోలీసులను ఆశ్రయించటంతో కేసు నమోదు చేసి అతడిని అరెస్టు చేశారు. మ్యాట్రిమోనీ సైట్ల పట్ల అలర్ట్‌గా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. వారి బుట్టలో పడి మోసపోవద్దని.. ఏదైనా అనుమానం ఉంటే వెంటనే పోలీసులను సంప్రదించాలని చెబుతున్నారు.

# ట్యాక్సీ, ఆటోవాలాల నయా దందా

## నడిచివేళ్లే భక్తులకు దక్కని టోకెన్లు



తిరుపతి మన జనప్రగతి మార్చి 24:- తిరుమలలో శ్రీవారి దర్శన టిక్కెట్లకు సంబంధించిన కొత్త దందా వెలుగులోకి వచ్చింది. ప్రయివేట్ ట్యాక్సీలు, ఆటోవాలాలు టైమ్ స్లాట్ టోకెన్లు భక్తులకు అమ్ముకుంటున్న విషయం బయటపడింది. ఆటోలు, ట్యాక్సీలలో భక్తులను తీసుకెళ్లి శ్రీవారిమెట్టుకు తీసుకెళ్లి.. మొదట్లోనే టోకెన్లు తీసుకుని సొమ్ములు చేసుకుంటున్నారు. ఆ టోకెన్లతో బస్సులు, ట్యాక్సీలు, కార్లలో భక్తులు తిరుమలకు చేరుకుంటున్నారు. దీంతో నడక మార్గంలో వెళ్లే భక్తులు టైమ్ స్లాట్ టోకెన్లు దొరక్కఇబ్బందులు పడుతున్నారు. గతంలో 1200వ మెట్టు దగ్గర సర్వదర్శనం టోకెన్లు జారీ చేసేవారు. కానీ, ప్రస్తుతం మొదట్లోనే ఈ కౌంటర్ ఏర్పాటు చేశారు. కాగా, ఇప్పటికే సర్వదర్శనం టోకెన్లను టీటీడీ భారీగా కుదించింది.

ఒకప్పుడు 6 వేల వరకూ టోకెన్లు జారీచేయగా.. ప్రస్తుతం రెండు, మూడు వేలకు పరిమితం చేశారు. ఇదే సమయంలో దర్శనం టోకెన్ల విషయంలో ట్యాక్సీ, ఆటోవాలాలు దందాకు పాల్పడుతున్నారు. దీంతో దర్శన టిక్కెట్ల దొరక్క నడకదారిలో వెళ్లే భక్తులు అగచాట్లుపడుతున్నారు. ఈ దందాను అరికట్టాలని నడక మార్గం భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ఒక్క కౌంటర్ మాత్రమే పెట్టారని, ఇది చాలా అన్యాయమని అంటున్నారు. కనీసం ఐదారు కౌంటర్లు పెట్టి ఎస్ఎస్డీ టోకెన్లు జారీచేయాలని, పిల్లలు ఊపిరాడక చాలా ఇబ్బందిపడుతున్నారని భక్తులు వాపోతున్నారు. టిక్కెట్ పొందలేని భక్తులు తిరుమలలో ఉచిత దర్శనం కోసం వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్దకు వెళ్లాలని మైక్‌లో అనౌన్స్ చేయడంతో చాలా మంది నిరాశతో వెనుదిరుగుతున్నారు. బస్సులు, వాహనాల్లో వెళ్లేవారికి టిక్కెట్లు ఇచ్చి, నడిచివేళ్లేవారికి టోకెన్ల ఇవ్వకపోవడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నడిచివేళ్లే భక్తులకు స్టాంపింగ్ వేయాలని, అప్పుడే వారికి న్యాయం జరుగుతుందని అంటున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు

## ఇద్దరు అదనపు ఎస్పీలకు 14 రోజుల రిమాండ్



హైదరాబాద్ మన జనప్రగతి మార్చి 24:- ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ అయిన భూపాలపల్లి అదనపు ఎస్పీ భుజంగరావు, హైదరాబాద్ నగర భద్రత విభాగం అదనపు డీసీపీ తిరుపతన్నను పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు విచారణలో వెల్లడించిన వివరాల ఆధారంగా వారిని అరెస్టు చేసి కొంపల్లిలోని న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. దాంతో కోర్టు వారికి 14 రోజుల రిమాండ్ విధించింది. అనంతరం వారిద్దరినీ చంచల్‌గూడ జైలుకు తరలించారు. భుజంగరావు ఎన్నికల ముందు వరకు పొలిటికల్ ఇంటెలిజెన్స్ విభాగంలో, తిరుపతన్న ఎస్ఐబీలో అదనపు ఎస్పీలుగా విధులు నిర్వర్తించారు. అప్పటి ప్రతిపక్ష నేతలు రేవంత్ సహా.. పలువురు కీలక రాజకీయ నేతల ఫోన్ల ట్యాపింగ్ చేసినట్లు వీరిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు, ఐన్యూస్ మీడియా నిర్వాహకుడు శ్రవణ్‌రావు అరువెల పాత్ర ఉన్నట్లు గుర్తించారు. కేసు వెలుగులోకి రాగానే.. ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులు దేశం విడిచి వెళ్లిపోయారు. ప్రస్తుతం వారిద్దరూ అమెరికాలో ఉన్నట్లు తెలియగా.. పోలీసులు లక్ అవుట్ నోటీసులు జారీ చేశారు ముందుగా ఎస్ఐబీలో ఆధారాల ధ్వంసం కేసులో ప్రణీత్‌రావును అరెస్టు చేశారు. అతడిని విచారిస్తున్న క్రమంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇదంతా అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావు కనుసన్నల్లోనే సాగినట్లు విచారణలో తేలింది. ఈ మేరకు ప్రణీత్‌రావు వాంగ్మూలంలో వెల్లడించాడు. రాష్ట్రంలో జరిగిన ఎన్నికలు, ఉపఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీల ముఖ్యనేతలను లక్ష్యంగా చేసుకొని ట్యాపింగ్‌లకు పాల్పడినట్లు గుర్తించారు. ప్రభాకర్ రావు ప్రత్యేకంగా స్పెషల్ టీంను ఏర్పాటు చేసుకొని ఫోన్ల ట్యాపింగ్‌కు పాల్పడినట్లు ప్రణీత్ రావు విచారణలో ఒప్పుకున్నాడు. విదేశాల నుంచి అత్యాధునిక పరికరాలు కొనుగోలు చేసి ట్యాపింగ్ చేసినట్లు వెల్లడించారు.

# బీజేపీలోకి మరో వైసీపీ ఎమ్మెల్యే

## ఎంపీ టిక్కెట్ ఖరారు!



జనసేన కూటమిలో చేరిన బీజేపీకి 10 ఎమ్మెల్యే, ఆరు ఎంపీ సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో శనివారం జరిగిన సీఈసీ సమావేశంలో ఆరు ఎంపీ స్థానాలు , 10 ఎమ్మెల్యే స్థానాలకు బీజేపీ అధిష్ఠానం అభ్యర్థులను ఖరారు చేసింది. సాయంత్రం ఏపీ ఎంపీ ,ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాను విడుదల చేయనుంది. ఇప్పటి

విజయవాడ మన జనప్రగతి మార్చి 24:- ఆంధ్రప్రదేశ్‌లో అధికార వైఎస్ఆర్సీపీకి మరో షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యే బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. గూడూరు ఎమ్మెల్యే వర ప్రసాద్.. ఢిల్లీలో కేంద్ర మంత్రి అనురాగ్ ఠాగూర్ సమక్షంలో కమలం పార్టీలో చేరారు. వరప్రసాద్‌కు తిరుపతి ఎంపీ సీటు దాదాపు ఖరారైనట్టు తెలుస్తోంది. 2014 ఎన్నికల్లో వరప్రసాద్ వైఎస్ఆర్సీపీ నుంచి తిరుపతి ఎంపీగా గెలిచారు. గత ఎన్నికల్లో ఆయనకు గూడూరు నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి విజయం సాధించారు. కానీ, ఈసారి మాత్రం సీఎం జగన్ మొండిచేయి చూపారు. గూడూరు టిక్కెట్‌ను ఎమ్మెల్సీ మురళీధరరావుకు కేటాయించారు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన వరప్రసాద్.. బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నారు. ఆదివారం ఢిల్లీకి వెళ్లి ఆ పార్టీలో చేర్నా. ఎమ్మెల్యేతో పాటు టీడీపీ నేత రోషన్ కూడా బీజేపీ కండువ కప్పుకున్నారు. ఆయనకు బద్వేల్ ఎమ్మెల్యే సీటు ఖరారు చేసినట్టు సమాచారం. టీడీపీ–

వరకూ ఎన్డీయే కూటమి మొత్తం 155 ఎమ్మెల్యే స్థానాలు, 13 ఎంపీ సీట్లకు అభ్యర్థులను ప్రకటించింది. ఇంకా, 20 అసెంబ్లీ, 10 ఎంపీ సీట్లు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో తెలుగుదేశం పార్టీ 7, బీజేపీ 10, జనసేన మూడు చోట్ల అభ్యర్తులను ప్రకటించాల్సి ఉంది. ఎమ్మెల్యే స్థానా రాజంపేట, గుంతకల్లు, ఆలూరు, అనంతపురం అర్బన్, దర్శి, చీపురపల్లి, భీమిలి స్థానాలకు టీడీపీ.. విజయవాడ వెస్ట్, ఎచ్చెర్ల, అనపర్తి, బద్వేల్, ఆదోని, పాడేరు, ధర్మవరం, జమ్మలమడుగు, కైకలూరు, వైజాగ్ నార్త్ సీట్లకు బీజేపీ.. పాలకొండ, రైల్వే కోడూరు, గుంతకల్లులో జనసేన అభ్యర్థులను ప్రకటించనున్నాయి. ఇక, ఎంపీ స్థానాలకు వస్తే అనకాపల్లి, అనంతపురం, రాజంపేట, కడప, ఒంగోలు, రాజమండ్రి, అరకు, నరసాపురం, తిరుపతి, విజయనగరం పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో ఆరు స్థానాలకు బీజేపీ, నాలుగు చోట్ల టీడీపీ అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.

# కవిత కేసు పై కిషన్ రెడ్డి ఆధారాలు ఉన్నాయన్నారు

## ఈడీ విచారణ చేయాలి



పరిస్థితి ఘోరంగా ఉందన్నారు. గతంలో కేఆర్ఎండీ అడ్డు చెప్పినా మేము పొలాలకు నీళ్లు ఇచ్చామన్నారు. నాగార్జున సాగర్ కట్ట మీదకు వెళ్ళడానికి మంత్రుల కు లాగులు తడుస్తున్నాయన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి లు సోయి లేకుండా ఉన్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ఇక్కడ వసూళ్లు చేసి ఢిల్లీ కి ముడుపులు కట్టే పనిలో బిజీగా ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ అండర్ స్టాండింగ్ తో అభ్యర్థులను పెడుతున్నారని తెలిపారు.

హైదరాబాద్ మన జనప్రగతి మార్చి 24:- ఎమ్మెల్సీ కవిత కేస్ పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తన దగ్గర ఆధారాలు ఉన్నాయి అంటున్నారు.. ఈడీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని కూడా విచారణ చేయాలని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సంచలన వ్యాక్యలు చేశారు. తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో చాలా చోట్ల పొలాలు ఎండి పోతున్నాయన్నారు. నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో ప్రజల్లో బలం లేని ఈ రెండు పార్టీలు కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. గతంలో కవిత ను విచారణ చేసి, ఏమి తేలలేదు అని చెప్పారని క్లారిటీ ఇచ్చారు. ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి కవిత ను అరెస్ట్ చేశారన్నారు. కవిత కేస్ పై కిషన్ రెడ్డి తన దగ్గర ఆధారాలు ఉన్నాయి అంటున్నారని, ఈడీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని కూడా విచారణ చేయాలని కీలక వ్యాక్యలు చేశారు.

# బీఆర్ఎస్ మళ్లీ టీఆర్ఎస్‌గా మారబోతుందా...




హైదరాబాద్ మన జనప్రగతి మార్చి 24:- బీఆర్ఎస్ పేరును మళ్లీ టీఆర్ఎస్‌గా మార్చే ఆలోచనలో పార్టీ హైకమాండ్ ఉందా? అంటే అవుననే సంకేతాలు వినిపిస్తున్నాయి. కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన బోయినపల్లి వినోద్‌కుమార్ మాటలు ఇలాంటి సంకేతాలనే అందిస్తున్నాయి. టీవీ9 నిర్వహించిన 5 ఎడిటర్స్ కార్యక్రమంలో పార్టీ పేరు మార్పుపై ఆయన కీలక విషయాలను వెల్లడించారు. పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా ఇటీవల వరుసగా జరుపుతున్న రివ్యూ మీటింగ్‌లో 80 శాతం కార్యకర్తలు ఇదే అభిప్రాయం వ్యక్తం చేసినట్టుగా చెప్పారు. మళ్లీ టీఆర్ఎస్‌గా మార్చాలనుకుంటే న్యాయ సలహాలు తీసుకోవాల్సి ఉందన్నారు. తెలంగాణ ప్రజలు కూడా టీఆర్ఎస్ పేరునే కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. అయితే బీఆర్ఎస్‌ను టీఆర్ఎస్‌గా మార్చడంపై, లోక్‌సభ ఎన్నికల తర్వాత పార్టీ అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకుంటుందన్నారు బి. వినోద్‌కుమార్. తెలంగాణ రాష్ట్ర సమితి పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చాక వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. పేరును మార్చినప్పటికీ.. దేశంలో పూర్తి స్థాయిలో పాగా వేయకలేపోయింది. ఇక మొన్నటి ఎన్నికల్లో అనూహ్య రీతిలో పరాజయం పాలయ్యింది. పార్టీ అధినేత కేసీఆర్ ప్రమాదవశాత్తూ జారీ కింద పడ్డారు. నిన్నటికి నిన్న కవిత అరెస్ట్ అయింది. ఈ పరిణామాలతో పేరు మార్చినప్పటి నుంచి పార్టీకి, నేతలకు ఎదురు దెబ్బలు తగులుతున్నాయని.. కొందరి వ్యాఖ్యానిస్తున్నారు. ఈ క్రమంలోనే పార్టీ కూడా మళ్లీ పేరు మార్పు దిశగా ఆలోచన చేస్తున్నట్లు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది.

# చేనేత కుటుంబం బలవన్మరణానికి ఆయనదే బాధ్యత

## ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



విజయవాడ మన జనప్రగతి మార్చి 24:- చేనేత కుటుంబం బలవన్మరణానికి జగన్ రెడ్డిదే బాధ్యత అని ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తెలిపారు. వైసీపీ నేతల వేధింపులు తట్టుకోలేకనే చేనేత కుటుంబం చనిపోయింది.. బీసీల ఆస్తులను కబ్జా చేసి ఇదేమని ప్రశ్నిస్తే బలి తీసుకుంటున్నారు ఆరోపించారు. బీసీలంటే జగన్ రెడ్డికి గిట్టదు.. ఐదేళ్లుగా బీసీల ఆస్తులను కబ్జా చేస్తున్నారు అని ఆయన మండిపడ్డారు. బడుగు, బలహీన వర్గాలను అణగదొక్కేస్తున్నారు.. సామాజిక న్యాయం మాటలకే పరిమితమా జగన్ రెడ్డీ? అని ప్రశ్నించారు. బీసీలపై దమనకాండ ఆపి నిందితులపై చర్యలు తీసుకోవాలి అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అలాగే, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల మీద కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అచ్చెన్నాయుడు అన్నారు. ఇప్పటి వరకు నా మీద 15 కేసులు పెట్టారని చెప్పుకొచ్చారు.. అయితే, పది కేసులే ఉన్నాయని అఫిడవిట్‌లో నమోదు చేస్తే.. తప్పుడు సమాచారం ఇచ్చానని.. నా మీద చర్యలు తీసుకోవాలంటూ వైసీపీ వాళ్లు ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసే వారు అని ఆయన పేర్కొన్నారు. దీంతో నా నామినేషన్ కూడా తిరస్కరణకు గురయ్యేదన్నారు. అభ్యర్థులు ఇలాంటి ప్రతి అంశాన్నీ దృష్టిలో ఉంచుకోవాలి.. తాను, తన పార్టీ తప్ప రాష్ట్రంలో ఎవరూ ఉండకూడదని జగన్ ప్రయత్నిస్తున్నారు.. అందుకే ప్రజల భవిష్యత్తు కోసం జనసేన– బీజేపీలతో టీడీపీ పొత్తు పెట్టుకుందన్నారు. పొత్తులో భాగంగా కొందరికి సీట్లు రాకపోయినా.. బాధ పడొద్దు.. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అందరికి న్యాయం జరుగుతుందని అచ్చెన్నాయుడు వెల్లడించారు.

# బిడ్డకు జన్మనిచ్చి చెప్పాపెట్టకుండా పారిపోయిన తల్లి

## 5 నెలల తరువాత జరిగిందిదే




పూర్తిగా బరువు పెరిగి అందరి శిశువుల్లానే తయారైంది. అయితే ఆమె తల్లిని కనుగొనడం జిజిహెచ్ సిబ్బందికి గగనమై పోయింది. ఈ విషయాన్ని జిజిహెచ్ సూపరింటిండెంట్ కిరణ్ కుమార్ కొత్తపేట పోలీసులకు చెప్పారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు అలేఖ్యను గుర్తించే పనిలో పడ్డారు. కేవలం ఆమె ఆధార్ కార్డు ఆధారంగానే గుర్తించాల్సి రావడంతో పోలీసులు ఐదు నెలలుగా ఆమె అడ్రస్ కోసం గాలిస్తున్నారు. ఆధార్ అడ్రస్ ప్రకారం వెళ్లిన పోలీసులకు ఆమె

గుంటూరు మన జనప్రగతి మార్చి 24:- గత ఏడాది అక్టోబర్ 21 జిజిహెచ్?లోని గైనకాలజీ వార్డుకు నిండు నెలలతో కూడిన ఓ మహిళ చేరింది. ఆమె పేరు అలేఖ్య. ఆమెతో పాటు లక్ష్మీ అనే సహాయకురాలు వచ్చింది. చేరిన మరోసటి రోజే ఆడపిల్లకు జన్మనిచ్చింది. అయితే ఆ శిశువు బరువు తక్కువగా ఉంది. దీంతో లక్ష్మీ ఆ శిశువును పిడీయాట్రిక్ వార్డుకు తీసుకొచ్చింది. చిన్న పిల్లల వైద్యులు శిశువు గురించి వివరించే లోపే అక్కడ నుండి లక్ష్మీ వెళ్లిపోయింది. కొద్ది సేపటి తర్వాత లక్ష్మీ, అలేఖ్య ఇద్దరూ కలిసి జిజిహెచ్ నుండి వెళ్లిపోయారు. దీంతో శిశువు ఆలనా పాలనా జిజిహెచ్ సిబ్బందిపై పడింది పిడియాట్రిక్ వార్డులో ఉన్న శిశువును గత ఐదు నెలలుగా ఆసుపత్రి సిబ్బందే కంటికి రెప్పలా కాపాడుతూ వచ్చారు. బరువు తక్కువగా పుట్టిన శిశువు ఇప్పుడు అక్కడ కనిపించలేదు. దీంతో ఆమె ఎక్కదుందా అన్నదానిపై దర్యాప్తు కొనసాగించారు. అయితే అలేఖ్యను గుర్తించి జిజిహెచ్?కు తీసుకురావడానికి ఐదు నెలల సమయం పట్టింది. చిట్ట చివరగా నర్సరావుపేటలో అలేఖ్యను గుర్తించిన పోలీసులు జిజిహెచ్?కు తీసుకొచ్చారు. ఐదు నెలల వయస్సులో ఆరోగ్యంగా ఉన్న శిశువు చూసి తల్లి తల్లడిల్లిపోయింది. తప్పు తెలుసుకొని శిశువును తీసుకెళ్లేందుకు సిద్ధమైంది. శిశువు తక్కువ బరువు ఉండటంతో వైద్య ఖర్చులు పెట్టుకోలేక ఆసుపత్రిలో విడిచి పెట్టి వెళ్లినట్లు ఆమె చెప్పింది. ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడిందని శిశువును తీసుకెళ్తానని చెప్పడంతో అటు పోలీసులు, ఇటు ఆసుపత్రి సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తూ శిశువును అప్పగించారు.

# యూట్యూబ్ ఛానల్లపై క్రిమినల్ కేసులు పెడతాం

## భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



లను ప్రచారం చేస్తున్నాయన్నారు. ఇది వ్యక్తిగతంగా నాతోపాటు, మా పార్టీని దెబ్బతీయాలన్న కుట్రలో భాగంగానే జరుగుతున్నదని భావిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. ప్రజలను అయోమయానికి గురి చేసి, తప్పుదోవ పట్టించేందుకు చేస్తున్న చర్యగా భావిస్తున్నామన్నారు. గతంలో మాపై అసత్య ప్రచారాలను, అవాస్తవాలను ప్రసారం చేసిన, ప్రచురించిన మీడియా సంస్థలపైన కూడా న్యాయపరమైన చర్యలు

హైదరాబాద్ మన జనప్రగతి మార్చి 24:- కుట్రపూరితంగా అసత్యాలను ప్రచారం చేస్తున్న యూట్యూబ్ ఛానళ్లపై క్రిమినల్ కేసులు పెడతామని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు. బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన యూట్యూబ్ ఛానళు కొన్ని, ఏలాంటి ఆధారాలు లేకుండా అడ్డగోలుగా, అసత్యాలను పదేపదే ప్రసారం చేస్తున్నాయనీ తెలిపారు. ఇలాంటి యూట్యూబ్ ఛానళ్లపైన కఠినమైన న్యాయపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ యూట్యూబ్ ఛానళ్లపైన పరువు నష్టం ధావాలతోపాటు, కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నందుకు క్రిమినల్ కేసులను కూడా నమోదు అయ్యేలా చూస్తామని ఆయన తెలిపారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా తంబ్ నెయిల్స్ పెడుతూ, వార్తల పేరుతో శుద్ధ అబద్దాలను చూపిస్తున్నాయి. గుడ్డి వ్యతిరేకత వలనో లేదా అధికార పార్టీ ఇచ్చే డబ్బులకు ఆశపడి ఇలాంటి నేరపూరితమైన, చట్టవిరుద్ధమైన వీడియోలను, ఫేక్ న్యూస్ ప్రారంభించామనీ తెలిపిన కేటీఆర్, ప్రస్తుతం కొన్ని యూట్యూబ్ ఛానల్స్ చేస్తున్న ఈ దుర్మార్గపూరిత, కుట్రపూరిత చర్యలను చట్టబద్ధంగా ఎదుర్కొంటామన్నారు. అసత్యాలను అదేపనిగా ప్రచారం చేసి, అడ్డమైన తంబునెల్స్ తో వార్తల పేరిట ప్రాపగండకు పాల్పడుతున్న యూట్యూబ్ ఛానళ్లపైన పరువు నష్టం కేసులు నమోదు చేయడంతో పాటు క్రిమినల్ చర్యలు కూడా తీసుకుంటామనీ హెచ్చరించారు. దీంతోపాటు ఆయా యూట్యూబ్ ఛానళ్లను నిషేధించాలని యూట్యూబ్ కి అధికారికంగా ఫిర్యాదు కూడా చేస్తామనీ తెలిపారు. ఇప్పటికైనా తమ తీరు మార్చుకోవాలని విజ్ఞప్తి చేస్తూనే, కుట్రపూరితంగా వ్యవహారం నడిపే యూట్యూబ్ ఛానళ్లు చట్ట ప్రకారం తగిన శిక్షకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఇలాంటి కుట్రపూరిత చానళ్ల ప్రాపగాండా,, అసత్య ప్రచారం పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలంగాణ ప్రజలకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

# వైసీపీ నాయకులు చేస్తున్న భూదందాలకు పేదలు బలైపోతున్నారు

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్



విజయవాడ మన జనప్రగతి మార్చి 24:- ఒంటిమిట్ట మండలంలో చేనేత కార్మికుడు సుబ్బారావు కుటుంబం మరణంపై సందేహాలు కలిగిస్తోంది అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. వైసీపీ నాయకులు చేస్తున్న భూ దందాలకు పేదలు బలైపోతున్నారు అని విమర్శలు గుప్పించారు. ఆ కుటుంబానికి వారసత్వంగా వచ్చిన కొద్దిపాటి భూమి మీద హక్కులు లేకుండా చేసేశారు.. ఆ కుటుంబా నికి చెందిన ఆస్తి వైసీపీ నేతల పేరు మీదకు ఎలా మారిపోయింది..? అని ప్రశ్నించారు. సామూహిక మరణాలకు కారకులెవరో సమగ్ర విచారణ చేపట్టాలి అని ఆయన డిమాండ్ చేశారు. వైసీపీ పాలకులు ప్రజల ఆస్తులు హస్తగతం చేసుకొనేందుకే ల్యాండ్ టైటిలింగ్ చట్టం తెచ్చింది అని పవన్ కళ్యాణ్ అన్నారు. అంతే కాదు ఆస్తులు రిజిస్ట్రేషన్ తరవాత కనీసం దస్తావేజులు కూడా ఇవ్వడం లేదు అని పవన్ కళ్యాణ్ అన్నారు. కేవలం ఫోటోస్టాట్ కాపీలు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం కూడా వైసీపీ భూదందా కుట్రలో భాగమే అనిపిస్తోంది.. అధికార పదవుల్లోని ముఖ్య నాయకులు భారీగా దోచేస్తుంటే స్థానికంగా ఉన్న నాయకులు పేదల భూములు గుంజేస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిని చట్టపరంగా చేసేందుకే చట్ట సవరణలు, కొత్త చట్టాలు తీసుకొచ్చారు.. రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తాం అని హామీ ఇచ్చారు. భూ దందాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

# రాష్ట్రంలోని పార్టీలను మోడీ బెదిరించి, భయపెట్టి కాళ్ల దగ్గర పెట్టుకున్నారు..



విజయవాడ మన జనప్రగతి మార్చి 24:- ప్రత్యేక హెూదా.. ఆంధ్రుల హక్కుపై ఏపీకి ప్రత్యేక తరగతి హెూదా, విభజన హామీల సాధన సమితి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రజలు విషమ పరిస్థితిలో ఉన్నారు.. నిజమైన ప్రజాస్వామ్య పద్దతిలో జరిగే చివరి ఎన్నికలు 2024..అత్యంత ప్రమాదకర స్థితిలో ప్రజాస్వామ్యం ఉంది.. రాష్ట్రంలోని పార్టీలను బెదిరించి, భయపెట్టి మోడీ కాళ్ళ దగ్గర పెట్టుకున్నారు అని ఆయన ఆరోపించారు. ఎన్టీఆర్ తెలుగువాడి ఆత్మగౌరవం కోసం పెట్టిన పార్టీ టీడీపీ.. పవన్ కళ్యాణ్ ఎవరి ముందూ తలవంచనని చెప్పిన మోడీకి ఎందుకు తల వంచారు అని ప్రశ్నించారు. రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమాలు, ధర్నాలు, ఆందోళనలు చేశామన్నారు. మోడీ మాయలో ఎవరూ పడవద్దు.. ఉత్తర భారత జనతాపార్టీనీ తుక్కు తుక్కు గా ఓడించాలి అని పిలుపునిచ్చారు. పోలవరాన్ని ప్రక్కన పెట్టి ఉత్తరాంధ్రలో ఎలా పోటీ చేస్తారు.. కృష్ణ పట్నం పోర్టును తొక్కిపెట్టారు అని పేర్కొన్నారు. రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీని ఓడించాలని పిలుపునిస్తున్నాం.. రాష్ట్రం గురించి ఒక్క మాట కూడా ప్రధాని మోడీ మాట్లాడలేదు అని చలసాని శ్రీనివాస్ తెలిపారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగంశెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక హెూదా తో పాటు రాష్ట్ర విభజన బిల్లు ఆమోదం చేసారు.. ప్రస్తుతం టీడీపీ, జనసేన కేంద్ర ప్రభుత్వానికి బానిసలుగా ఉన్నారు.. వైసీపీ మూడు రాజధానులు అంటూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసింది.. మరలా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏపీకి ప్రత్యేక హెూదా వస్తుంది అని ఆయన చెప్పుకొచ్చారు.

# ఏపీలో బీజేపీ పోటీచేసే అభ్యర్థులు ఫైనల్




విజయవాడ మన జనప్రగతి మార్చి 24:- ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో బీజేపీ పోటీ చేసే లోక్ సభ, అసెంబ్లీ స్థానాల అభ్యర్థులు దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తుంది. అలాగే, కొందరు సీనియర్లను అసెంబ్లీక్ పోటీ చేయాలని బీజేపీ అధిష్టానం సూచించింది. ప్రతి ఒక్కరూ ఎంపీ స్థానాలే ఆశిస్తే ఎలా అని కమలం పార్టీ ప్రశ్నించినట్లు తెలుస్తుంది. అలాగే, అనపర్తి అభ్యర్థి విషయంలో కసరత్తు కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. ఇక, తాజాగా వైసీపీని వీడి కమలం పార్టీలో జాయిన్ అయిన ఎమ్మెల్యే వరప్రసాద్ కు తిరుపతి లోక్ సభ స్థానాన్ని బీజేపీ కేటాయించింది.

**బీజేపీ లోక్ సభ అభ్యర్థులుగా..!**

రాజమండ్రి- పురందేశ్వరి
అనకాపల్లి- సీఎమ్.రమేశ్
అరకు- కొత్తపల్లి గీత
రాజంపేట- కిరణ్ కుమార్ రెడ్డి
తిరుపతి- వరప్రసాద్ (మాజీ ఎంపీ)
నరసాపురం- శ్రీనివాస వర్మ ( ఏపి బిజేపి రాష్ట్ర కార్యదర్శి)

**బీజేపీ అసెంబ్లీ అభ్యర్థులుగా దాదాపు వీరే..!**

ఎచ్చెర్ల - నడికుదిటి ఈశ్వర్ రావు
విజయవాడ వెస్ట్ - సుజనా చౌదరి
బద్వేలు - పనతల సురేష్/జ్యోతి
ఆదోని - పార్ధసారధి
పాడేరు - ఉమా మహేశ్వరరావు
ధర్మవరం - వరదాపురం సూరి లేదా సత్యకుమార్
జమ్మలమడుగు - ఆదినారాయణ రెడ్డి
కైకలూరు - కామినేని శ్రీనివాస్ లేదా తపనా చౌదరి
వైజాగ్ నార్త్ - విష్ణుకుమార్ రాజు

# ప్రజాగళం పేరుతో ప్రజల్లోకి చంద్రబాబు



విజయవాడ మన జనప్రగతి మార్చి 24:- తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 27వ తేదీ నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. ప్రజాగళం పేరుతో టీడీపీ అధినేత ఎన్నికల ప్రచారం, సభలు, రోడ్ షోలు చేయబోతున్నారు. రోజుకు 3 నుంచి 4 నియోజకవర్గాల్లో సభలు, రోడ్ షోలు కొనసాగేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ప్రజాగళం పేరుతో ఈనెల 27వ తేదీ నుంచి వరుసగా పర్యటనలను ఆయన చేయనున్నారు. కాగా, ఈ నెల 27వ తేదీ నుంచి 31 వ తేదీ వరకు పర్యటన ఖారారు అయింది ఈ నెల 27వ తేదీన పలమనేరు, నగరి, నెల్లూరు రూరల్ సెగ్మెంట్లల్లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. అలాగే, 28వ తేదీన రాప్తాడు, సింగనమల, కదిరి నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. ఇక, 29వ తేదీన శ్రీశైలం, నందికొట్కూరు, కర్నూలుతో పాటు 30వ తేదీన మైదుకూరు, ప్రొద్దుటూరు, సూళ్లూరి పేట, శ్రీకాళ హస్తీలలో చంద్రబాబు ప్రచారం చేయనున్నారు. చివరగా 31వ తేదీన కావలి, మార్కాపురం, సంతనూతల పాడు, ఒంగోలులలో టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటించనున్నారు అని తెలుగుదేశం పార్టీ పేర్కొనింది.

# బీఆర్ఎస్‌కు మరో షాక్

## సంతోష్ రావు పై కేసు నమోదు



హైదరాబాద్ మన జనప్రగతి మార్చి 24:- లోక్ సభ ఎన్నికల ముందు ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ కు వరుసగా దెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే లిక్కర్ స్కామ్ లో కవిత అరెస్ట్ కాగా, తాజాగా బీఆర్ఎస్ నేత సంతోష్ రావుపై కేసు నమోదైంది. హైదరాబాద్ లోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ లో ఆయనపై పోలీస్ కేసు ఫైల్ అయ్యింది. అయితే రోడ్ నెంబర్ 14 లో ఉన్న ల్యాండ్ కబ్జాకు సంతోష్ రావు ప్రయత్నించారని ఆరోపణలు వచ్చాయి. నకిలీ డాక్యుమెంట్స్, ఫ్యాబ్రికేటెడ్ డోర్ నెంబర్ల సృష్టించి ల్యాండ్ కబ్జాకు యత్నించినట్టు బాధితులు ఆరోపిస్తున్నారు.బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 14 లో NECL కంపెనీ కు చెందిన భూమి ఉంది. అయితే అందులో అక్రమంగా చొరబడి నిర్మాణం చేపట్టారని సదరు భూ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో సంతోష్ రావు తో పాటు లింగారెడ్డి శ్రీధర్ పై బంజరాహిల్స్ పిఎస్ లో కేసు నమోదు అయ్యింది. కాగా సంతోష్ రావు పై 420, 468, 471, 447, 120, r/w 34 IPC కింద కేస్ నమోదు చేసినట్టు తెలుస్తోంది. అయితే కేసుకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# మేడారం సమ్మక్క సారలమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు



హైదరాబాద్ మన జనప్రగతి మార్చి 24:- మేడారం సమ్మక్క సారలమ్మ దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవు దినం కావడంతో వనదేవతల దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చారు. దీంతో సమక్క సారాలమ్మ ఆలయం ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. మహాజాతర ముగిసిపోయి నెల గడిచినా భక్తుల రద్దీ మాత్రం తగ్గడం లేదు. గొర్రెల బలి, బంగార(బెల్లం) లతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీంతో మునుగు జిల్లాలో రోడ్లన్నీ భక్తులతో కిటకిటలాడాయి. అమ్మవార్ల దర్శనానికి భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణమంతా అమ్మవార్ల నామస్మరణతో మారిమ్రోగింది. జాతర పరిసరాలు భక్తజన సంద్రంగా మారాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అమ్మవారికి బెల్లం (బంగారం) సమర్పిస్తున్నారు. ఉదయాన్నే గుడిసెలు వేసి ముంగిల వద్ద రంగవల్లులను అందంగా అలంకరించారు. వనదేవతలకు బెల్లం, చీరలు, ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. పరవశిస్తు అమ్మవార్ల ఆశీస్సుల కోసం భక్తులు పూనకాలతో గద్దెల వద్దకు చేరుకుంటున్నారు. దీంతో మేడారం జనసందోహంతో కిటకిటలాడింది. ఆధ్యాత్మిక భక్తితో మార్మోగింది. ఇక మరోవైపు మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులు గట్టమ్మను తప్పక దర్శించుకోవడం ఆనవాయితీ. గట్టమ్మ వద్ద ఆగి దర్శనం చేసుకోకపోతే సమ్మక్క సారలమ్మ ప్రార్థనలు చెల్లవని నమ్మకం. గట్టమ్మ సమ్మక్క తల్లికి అంగరక్షకురాలిగా, కాకతీయ రాజులతో జరిగిన యుద్ధంలో గట్టమ్మ తల్లి మేడారం పొలిమేరలో ఉండి వీరోచితంగా పోరాడి మేడారం పరిరక్షించిందని చెబుతారు.

# రక్తదానం చేసిన మెగా అభిమానులు




ప్రొద్దుటూరు మన జనప్రగతి మార్చి 24:- ప్రొద్దుటూరు పద్మభూషణ్ మెగాస్టార్ పవర్ స్టార్ ఫ్రెండ్స్ సేవాసమితి మరియు రాష్ట్ర రామ్ చరణ్ యువ శక్తి ఆధ్వర్యంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వారోత్సవాలు భాగంగా స్థానిక జిల్లా ఆసుపత్రిలో రక్తదానం కార్యక్రమం చేయడం జరిగింది .రామ్ చరణ్ ఆయు ఆరోగ్యంగాఉండాలని కోరుకుంటన్నాము. ఈ కార్యక్రమం లో మెగా ఫ్యామిలీ అభిమానులు రామారావు, %యఎ%, షరీఫ్(టైర్లు), మధు చిరు రాయల్, బాబూరావు,చిన్న, పల్లా రఘు, వేణు,సుబ్బారాయుడు, ఇమామ్,శంకర్, సుబ్బయ్య, రాము, పాల్గొన్నారు.

# క్రమశిక్షణకు మారుపేరు స్కౌట్స్ అండ్ గైడ్స్

## మడితాటి నరసింహారెడ్డి




అన్నమయ్య జిల్లా మన జనప్రగతి మార్చి 24:- స్కౌట్స్ తో విద్యార్థు ఉన్నలో క్రమశిక్షణ, ఐక్యత భావం పెంపొందుతుందని ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఏపీ మోడల్ స్కూల్ లతోపాటు అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని స్కౌట్స్ అండ్ గైడ్స్ అన్నమయ్య జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి కోరారు. ఆదివారం ఉదయం మదనపల్లిలోని జి.ఆర్.టి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ లీడర్స్ కు ప్రారంభ కోర్స్ నందు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ఏర్పాటుకై తమ పాఠశాల తరపున మొదట 381 రూపాయలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. అనంతరం విద్యార్థుల ఎంపికను పూర్తి చేయాలన్నారు. గత సంవత్సరం యూనిట్ ఏర్పాటు కోసం రిజిస్ట్రేషన్ చేసిన వారు ఈ సంవత్సరం కూడా రెన్యువల్ రిజిస్ట్రేషన్ ను తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. బాలురు (స్కౌట్స్), బాలికలు( గైడ్స్) తో కూడిన స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్స్ లలో బాలురకు ఒక యూనిట్, బాలికలకు మరొక యూనిట్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటే అదనపు యూనిట్లను కూడా ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ప్రస్తుత బిగినర్స్ కోర్స్ శిక్షణ అనంతరం స్కౌట్ మాస్టర్లకు, గైడ్ కెప్టెన్లకు బేసిక్ శిక్షణను ఇచ్చి వారికి సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. అనంతరం అసిస్టెంట్ సెక్రటరీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ నందు చేరిన విద్యార్థులకు రెండు సంవత్సరాలు శిక్షణా కార్యక్రమం, క్యాంపులలో భోజన వసతి ఉచితంగా అందించబడుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, రవీంద్రారెడ్డి లు మాట్లాడుతూ విద్యార్థులకు అందించే రెండు సంవత్సరాల శిక్షణలో త్రితీయసోపానం, రాజ్య పురస్కార్ కోర్స్ ఎగ్జామ్స్ నిర్వహించి ప్రతిభ చూపిన వారికి గవర్నర్ గారిచే జారీ చేయబడిన సర్టిఫికెట్స్ ప్రధానం చేయబడుతుందన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్ కలవారికి జీవో నెంబర్ 27 ప్రకారం విద్యా, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం కలదన్నారు. అనంతరం పిటిఎం ఎంఈఓ నారాయణ మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా విద్యార్థులకు చిన్ననాటి నుండే సామాజిక సేవా భావం, నైతిక విలువలు పెంపొందుతాయన్నారు. కొత్తకోట ఎంఈఓ రెడ్డి శేఖర్ మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా విద్యార్థులలో శారీరిక దారుఢ్యంతోపాటు మానసిక వికాసం అలబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్, ఆంగ్ల ఉపాధ్యాయులు మహమ్మద్ ఖాన్, రిసోర్స్ కమిటీ మెంబర్ లక్ష్మిరెడ్డి, కబ్ మాస్టర్లు సుబ్బారెడ్డి, లక్ష్మీపతి, విద్యాధర్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన అభ్యర్థికి సపోర్టుగా సీనియర్ హీరో



విజయవాడ మన జనప్రగతి మార్చి 24:- ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ పార్టీలు ప్రచారాన్ని వేగవంతం చేశాయి. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాకముందే మెజారిటీ స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించిన రాజకీయ పార్టీలు ప్రచార పర్వాన్ని పరుగులు పెట్టించే పనిలో ఉన్నాయి. ఇక ఎన్నికల నేపథ్యంలో సినీనటులు, పలువురు ప్రముఖులు కూడా తమకు నచ్చిన పార్టీలకు, అభ్యర్థులకు మద్దతు ప్రకటిస్తున్నారు. ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తే వారితో కలిసి ప్రచారాలు నిర్వహించే అవకాశాలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలోనే జనసేన పార్టీ అభ్యర్థికి ఊహించని విధంగా సినీ హీరో మద్దతు లభించింది. జనసేన తరుపున తాడేపల్లి గూడెం నుంచి పోటీ చేస్తున్న బొలిశెట్టి శ్రీనివాస్‌కు సీనియర్ హీరో సుమన్ మద్దతు ప్రకటించారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో బొలిశెట్టి శ్రీనివాస్‌ను కలిశారు హీరో సుమన్. ఆయనకు మద్దతు ప్రకటించారు. బొలిశెట్టి విజయానికి కృషి చేస్తానని చెప్పారు. బొలిశెట్టి శ్రీనివాస్ నిస్వార్థమైన నాయకుడన్న సుమన్.. సొంత డబ్బు ఖర్చుపెట్టి ప్రజల కోసం పనిచేసే వ్యక్తిగా అభివర్ణించారు. అలాంటి వ్యక్తులే ఇప్పుడు ప్రజలకు కావాలని.. అందుకే అందరూ ఆయనకు ఓటువేసి గెలిపించాలని సుమన్ కోరారు. రాజకీయాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని , అభివృద్ధి చేసే నాయకులనే ఎన్నుకోవాలని సూచించారు. ఇదే సమయంలో తెలంగాణ రాజకీయాలపైనా సుమన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కేసీఆర్ అభివృద్ధి చేశారన్న సుమన్.. ప్రజలు ఎందుకో తిరస్కరించారని అభిప్రాయపడ్డారు. మరోవైపు ఏపీలో జనసేన పార్టీ 21 అసెంబ్లీ, రెండు ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తోంది. అయితే అధికారికంగా తొమ్మిది మంది అభ్యర్థులను ప్రకటించారు పవన్ కళ్యాణ్. మరో 9 స్థానాలలో అక్కడి అభ్యర్థులకు స్పష్టత ఇచ్చి ప్రచారం చేసుకోవాలని సూచించారు. ఆ రకంగానే తాడేపల్లిగూడెంలో బొలిశెట్టి శ్రీనివాస్‌ను ప్రచారం చేసుకోవాల్సిందిగా జనసేన అధిష్టానం సూచించింది. దీంతో బొలిశెట్టి శ్రీనివాస్ ప్రచారంలో పడ్డారు.

# 28 నుండి పాలిసెట్, ఏపి ఆర్ జెసి ప్రవేశాలకు ఉచిత శిక్షణ

## ఉచిత శిక్షణ కరపత్రాలు విడుదల



పులివెందుల మన జనప్రగతి మార్చి 24:- పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(మెయిన్)లో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం వారి సహకారంతో, స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల లో 10 వ తరగతి పరీక్షలు రాసి ఉన్నత చదువుల కొరకు ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కొరకు పాలీసెట్, ఏపి ఆర్ జేసీ ప్రవేశాలకు గత 14 సంవత్సరాలు గా నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ కార్యక్రమం ఈ నెల 28వ తేదీ నుండి ప్రారంభం కానున్నట్లు సేవాసమితి అధ్యక్షులు రాజు తెలిపారు. అందుకు సంబందించిన కరపత్రాలను ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ఎస్వి సుబ్బారెడ్డి,కృష్ణారెడ్డి,జిల్లా సైన్స్ అధికారి మహేశ్వర్ రెడ్డి, శ్రీదేవి, సుబ్బిరెడ్డి మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు విడుదల చేశారు. కావున ఆసక్తి గల గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు



కడప మన జనప్రగతి మార్చి 24 : - సార్వత్రిక ఎన్నికలు -2024 కు సంబంధించి ఎన్నికల విధుల్లో పాల్గొనే 33 నిత్యావసర సేవలు అందించే శాఖలకు చెందిన వారికి కేంద్ర ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పిస్తోందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వివిధ విభాగాల్లో విధుల్లో ఉంటూ పోలింగ్ రోజు ఓటు వేయలేని 33 శాఖలకు చెందిన వారికి పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిందని, ఈ అవకాశాన్ని అర్హులైన ఆయా విభాగాలకు చెందిన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్వరలో రాష్ట్రంలో లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే అర్హతవున్న విభాగాల వివరాలను వెల్లడించింది. ఇందు కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించడంతో పాటు పోస్టల్ బ్యాలెట్ కి సంబంధించి ఫారం 12 డి లను అందుబాటులో ఉంచాల్సిందిగా కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొందన్నారు. ఇందుకోసం జిల్లాలో ఒక నోడల్ అధికారిని కేటాయించడం జరిగిందన్నారు. సదరు నోడల్ అధికారి సంబంధిత ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం గురించి తెలియజేస్తారన్నారు.

లి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించిన విభాగాలు....

1. మెట్రో
2. రైల్వే రవాణా (ప్రయాణికులు, సరుకు రవాణా) సేవలు
3. పోలింగ్ రోజు కార్యకలాపాలను కవర్ చేయడానికి కమిషన్ ఆమోదంతో అధికార లేఖలు జారీ పొందిన మీడియా వ్యక్తులు.
4. విద్యుత్ శాఖ
5. బీఎస్ఎన్ఎల్
6. పోస్టల్ టెలిగ్రామ్
7. దూరదర్శన్
8. ఆలిండియా రేడియో
9. రాష్ట్ర మిల్క్ యూనియన్, మిల్క్ కో.ఆపరేటివ్ సొసైటీలు
10. ఆరోగ్య శాఖ
11. ఫుడ్ కార్పొరేషన్ డిపార్ట్మెంట్
12. విమానయానం
13. రోడ్డు రవాణా సంస్థ
14. అగ్నిమాపక సేవలు
15. ట్రాఫిక్ పోలీస్
16. అంబులెన్స్ సేవలు
17. షిప్పింగ్
18. ఫైర్ ఫోర్స్
19. జైళ్లు
20. ఎక్సైజ్ శాఖ
21. వాటర్ ఆథారిటీ
22. ట్రెజరీ సర్వీస్
23. అటవీశాఖ
24. సమాచార, ప్రజాసంబంధాల శాఖ
25. పోలీసు
26. పౌర రక్షణ- హోంగార్డులు
27. ఆహార పౌర సరఫరాలు - వినియోగదారుల వ్యవహారాలు
28. ఎనర్జీ (పవర్)
29. ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా
30. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో
31. డిపార్ట్మెంట్ ఆఫ్ పీడబ్ల్యూడి
32. నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్స్
33. విపత్తు నిర్వహణ

# కోడ్ ఉల్లంఘనపై కొరడా



కడప మన జనప్రగతి మార్చి 24 : జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై.. మోడల్ కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం 194 ఫిర్యాదులు అందగా.. అందులో 193 ఫిర్యాదులను పరిష్కరించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వివిధ ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అందులో భాగంగా.. 24-03-2024 (ఆదివారం) మధ్యాహ్నం 12 గంటలకు.. జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ ద్వారా విడుదల అయిన ఫిర్యాదుల పరిష్కార నివేదిక మేరకు ఇప్పటి వరకు మొత్తం 194 ఫిర్యాదులు అందగా.. అందులో 193 ఫిర్యాదులకు పరిష్కారం అందగా ఒక్కటి ప్రోగ్రెస్‌లో ఉంది. ఆ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. ప్రింట్ మీడియా ద్వారా 45 ప్రతికూల వార్తలు (ఫిర్యాదులు) అందగా.. 44 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. కంప్లైంట్ మానిటరింగ్ యాప్/సీఈవో ద్వారా 23 ఫిర్యాదులు అందగా.. 23 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. డిస్ట్రిక్ట్ కాల్ సెంటర్ ద్వారా 3 ఫిర్యాదులు అందగా.. మూడింటిని పరిష్కరించడం జరిగింది ఎన్. జి.ఎస్.పి (1950) ద్వారా 3 ఫిర్యాదులు అందగా.. మూడింటిని పరిష్కరించడం జరిగింది. ఎన్.జి.ఎస్.పి (సిటిజన్) యాప్ ద్వారా 104 ఫిర్యాదులు అందగా 104 పరిష్కరించడం జరిగింది. సోషల్ మీడియా ద్వారా 7 ఫిర్యాదులు అందగా... 7 పరిష్కారమయ్యాయి. ఎలెక్ట్రానిక్ మీడియా ద్వారా 5 ఫిర్యాదులు అందగా.. 5 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది ఆఫ్ లైన్ ద్వారా 4 ఫిర్యాదులు అందగా.. 4 పరిష్కారమయ్యాయి.

# త్రీటౌన్ పరిధిలో కేంద్ర బలగాల కవాతు



ప్రొద్దుటూరు, మన జనప్రగతి మార్చి 24:- కడప జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు రాబోయే జనరల్ ఎలక్షన్ మరియు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు రాకుండా చేయడానికి మరియు ప్రజలు తమ ఓటు హక్కును ధైర్యంగా వినియోగించుకోవడానికి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని పీచమనచడానికి ప్రొద్దుటూరు లో రాజీవ్ సర్కిల్, ఎర్రన్న కొట్టాలు, భగత్ సింగ్ కాలనీ, ఆచార్ల కాలనీ మరియు మార్కెట్ ఏరియా ప్రాంతాలలో కేంద్ర పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు.

# జగనన్న సంక్షేమ పథకాలే తమను గెలిపించనున్నాయి

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, మన జనప్రగతి మార్చి 24:- జగనన్న సంక్షేమ పథకాలే తమను గెలిపించనున్నాయని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 32 వ వార్డు నందు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, వారి సతీమణి రాచమల్లు రమాదేవి ఎన్నికల ప్రచారంలో పాల్గొనగా, వారికి వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, వైయస్ఆర్సీపీ నాయకులు మరియు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ప్రతి గడపలో అందిన జగనన్న సంక్షేమ పథకాలు అందడంతో ప్రజలు సంతోషంగా తిరిగి తమనే గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం మంచి చేసి ఉంటేనే ఆదరించాలని ఆయన వార్డు లోని ప్రతి గడపకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి, ఆప్కాబ్ ఛైర్మన్ మల్లెల ఝాన్సీ, వైసీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, వైసీపీ నాయకులు పాతకోట బలరామిరెడ్డి, రాయపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మూకుమ్మడి 33 మంది గ్రామ వాలంటీర్లు రాజీనామా



బొమ్మనహాల్ మన జనప్రగతి మార్చి 24:- బొమ్మనహాల్ మండల పరిధిలోని దర్గా హొన్నూరు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రెండు గ్రామ సచివాలయ-1,సచివాలయ-2 పరిధిలో ప్రభుత్వానికి,ప్రజలకు రథసారతులుగా పనిచేస్తున్న టువంటి గ్రామ ప్రజలకు సంక్షేమ పథకాలు ఇంటి దగ్గరికి చేరువేస్తున్న 33 మంది గ్రామ వాలంటీర్లు వారి వారి వ్యక్తిగత కారణాల వలన రాజీనామా చేస్తూ ఆ రాజీనామా పత్రాన్ని గ్రామ సర్పంచ్ శకుంతలమ్మ కు గ్రామ వాలంటీర్లు అందజేయడం జరిగింది చేయడం జరిగింది, రాజీనామా చేసిన గ్రామ వాలంటీర్లు సర్పంచి వారితో మాట్లాడుతూ,దయచేసి మేము చేస్తున్నట్టు వంటి రాజీనామా పత్రాన్ని అధికారికంగా ఆమోదించవలసిందిగా బొమ్మనహాల్ మండలం ఎంపీడీవో వారికి తెలియజేయా వలసిందిగా గ్రామ వాలంటీర్లు కోరారు,ఈ కార్యక్రమంలో దర్గాహొన్నూరు సచివాలయం-1,సచివాలయం-2 గ్రామ వాలంటీర్లు అందరూ మరియు వైఎస్ఆర్సిపి నాయకులు, అభిమాన,కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు ప్రజలు తనను పోటీ చేయాలని సర్వేల ద్వారా కోరుకున్నారు

## మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



ప్రొద్దుటూరు, మన జనప్రగతి మార్చి 24:- ప్రొద్దుటూరు ప్రజలు తనను పోటీ చేయాలని సర్వేల ద్వారా కోరుకున్నారని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నంగనూరుపల్లి గ్రామం నుండి నగేష్ ఆధ్వర్యంలో 50 కుటుంబాలు తెలుగు దేశం పార్టీలోకి చేరాయి. ఈ సందర్భంగా ఆయన పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనకు టికెట్ రావడానికి ప్రొద్దుటూరు ప్రజలు కారణమని, ప్రజా మద్దతు తనకే వుందన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అరాచకాలు యెక్కువ అయ్యాయని, వీటికి పరిష్కారం తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావాలని వివరించారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అరాచకాలు ఎక్కువయ్యాయని, అందుకోసమే తాను పోటీ చేస్చున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామాపురం గురివిరెడ్డి, చౌటపల్లి లక్ష్మి రెడ్డి, బాలుడు, సోములవారిపల్లి సాంబ శివుడు, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానికంగా ఉంటాం... ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయం



అనంతపురం బ్యూరో మన జనప్రగతి మర్చి 24:- ఎన్నికల ప్రచారంలో భాగంగా కళ్యాణదుర్గం నియోజకవర్గం కళ్యాణదుర్గం మున్సిపాలిటీ 7వ వార్డు విద్యానగర్ లో కళ్యాణదుర్గం టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు కోడలు ఇషిత పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో పాటు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మున్సిపాలిటీలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. తాము స్థానికంగా ఉ ంటూ ప్రజలకు అందుబాటులో ఉంటామని, ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయమని తెలుగుదేశం పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి

# ప్రమాద నివారణ చర్యలు పట్టవా?!

### స్టేషన్ పక్కనే పొంచి ఉన్న ప్రమాదం

### చోద్యం చూస్తున్న అధికారుల

### కాలో, చెయ్యి విరిగితే గాని స్పందించరా?



ఉరవకొండ మన జనప్రగతి మార్చి 24:- ఉరవకొండ స్టేషన్ పక్కనేపెద్ద ప్రమాదం పొంచి ఉంది.ప్రమాద నివారణ చర్యలు ఆయా శాఖల అధికారులు తీసుకోవడం లేదని పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాన రహదారి ఉంది. ఈ మార్గంలో నిత్యం స్టేట్ బ్యాంకు వచ్చే ఖాతాదారులు వెళ్ళుతుంటారు. అలాగే ఇందిరా నగర్ కు వెళ్లే ప్రహదాన రహదారి కూడా ఇదే. పెద్ద మ్యాన్ హోల్ ఏర్పాటు చేశారు. మూత వేయటం లేదు. మూత ఏర్పాట్లు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు-రాత్రిపూట తరచుగా విద్యుత్ అంతరాయం ఉ ంటుంది. పాదచారులు, ద్విచక్ర వాహనదారులు ఏమాత్రం ఏమరపాటుకు గురైనా ప్రమాదానికి గురికాక తప్పదు. మ్యాన్ హోల్ కు మూత ఏర్పాటు చేయడంలో ఆ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రమాద నివారణ ముందస్తు చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలాకాకుండా ప్రమాదవశాత్తు ఎవరైనా పడి కాలో, చేయి విరగొట్టుకుంటే గాని అధికారులు స్పందించరా అని ఆ కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే స్పందించి ప్రమాద నివారణ చర్యల్లో భాగంగా మూత ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# ఉరవకొండలో ఐపీఎల్ బెట్టింగుల జోరు!

**ఉరవకొండ మండలంలో ఊపందుకున్న పందేలు**

**యాప్‌ల ద్వారా ఆన్‌లైన్‌లోనే బెట్టింగులు**

**గుర్తించలేకపోతున్న పోలీసులు**

**యువకులు, చిరుద్యోగులకు వ్యసనంగా మారిన వైనం**

**అప్పులు చేసి మరీ పందేలు కాస్తున్న పరిస్థితి**

**గెలిచేవారు 10 శాతం.. కోల్పోయేవారు 90 శాతం**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) క్రికెట్ సీజన్ ప్రారంభం కావడంతో ఉరవకొండ ప్రాంతంలో ఆన్‌లైన్ బెట్టింగులు మొదలయ్యాయి. ప్రత్యేకించి యువకులు సంబంధిత యాప్‌లను డౌన్ లోడ్ చేసుకుని జోరుగా పందేలు కాస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ఇంటి నుంచి కదలకుండానే బెట్టింగులు జరుపుతున్నారు.



ఉరవకొండ మన జన ప్రగతి మార్చి 23. ప్రభఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) క్రికెట్ సీజన్ ప్రారంభం కావడంతో ఉరవకొండ పట్టణం అలాగే మండలంలో ఆన్‌లైన్ బెట్టింగులు మొదలయ్యాయి. ప్రత్యేకించి యువకులు సంబంధిత యాప్‌లను డౌన్ లోడ్ చేసుకుని జోరుగా పందేలు కాస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉ పయోగించుకుని ఇంటి నుంచి కదలకుండానే బెట్టింగులు జరుపుతున్నారు. ఈ నెల 22 వ తేదీన ప్రారంభమైన ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు మే వరకు జరగనున్న విషయం తెలిసిందే. దీంతో బెట్టింగురాయుళ్ల కోలాహలం పెరిగింది. తొలి రోజు నుంచే ఆన్‌లైన్‌లో పందేలు కాస్తున్నట్టు తెలిసింది. వాస్తవానికి ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా ఉరవకొండ ప్రాంతంలో ఏడెనిమిదేళ్ల నుంచి బెట్టింగులు జరుగుతున్నాయి. అప్పట్లో బెట్టింగురాయుళు పట్టణ ప్రాంతాల్లో ఉండే లాడ్జిలలో గదులను అద్దెకు తీసుకుని, ల్యాప్ టాప్‌లతో సెల్‌ఫోన్ల ద్వారా పందేలు కాసేవారు. ఈ సమాచారం పోలీసులకు దృష్టికి రావడంతో దాడులు నిర్వహించి బెట్టింగురాయుళ్లను అదుపులోకి తీసుకోవడం కూడా జరిగింది. గతంలో మాదిరిగా లాడ్జిలలో బస చేసి పందేలు కాయాల్సిన పనిలేకుండా ఎక్కడి నుంచైనా బెట్టింగులు కాసేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటున్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ చేతిలో వుంటే చాలు... ప్లేస్టోర్ నుంచి సంబంధిత యాప్‌లను డౌన్ లోడ్ చేసుకుని పందేలు కాసే వెసులుబాటు కలిగింది. దీంతో ఎవరు, ఎక్కడ బెట్టింగుల కు పాల్పడుతున్నారో గుర్తించలేని పరిస్థితి ఏర్పడిందని ఒక పోలీసు అధికారి పేర్కొన్నారు. కళాశాల విద్యార్థిలు, యువకులు, చిరుద్యోగులు, వృత్తి కార్మికులు ఐపీఎల్ బెట్టింగుల్లో పాల్గొంటున్నట్టు సమాచారం.

**బెట్టింగుల కోసం ఆన్‌లైన్ రుణాలు**

కొంతమంది యువకులు క్రికెట్ బెట్టింగుల కోసం ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా అధిక వడ్డీకి రుణాలు తీసుకుంటున్నట్టు తెలిసింది. మరికొంత మంది నెలకు నూటికి రూ.10 చొప్పున వడ్డీకి అప్పులు తీసుకుంటున్నారు. చేతిలో డబ్బులు లేకపోతే ద్విచక్ర వాహనాలను, బంగారం ఉ ంగరాలను తాకట్టు పెట్టి మరీ బెట్టింగులకు పాల్పడుతున్నట్టు చెబుతున్నారు. అయితే క్రికెట్ బెట్టింగుల్లో డబ్బులు వచ్చినవారు పదిశాతం మంది వుంటే పోగొట్టుకున్న వారు 90 శాతం మంది వున్నారని అంటున్నారు.

# షుగరు పేషెంట్లకు గుడ్ న్యూస్..

## రెండేళ్లలో మందు?



శరీరానికి ఎన్ని వ్యాధులు వచ్చినా నయం చేయడానిక మందులున్నాయి కానీ షుగర్ వ్యాధి వస్తే మాత్రం శాశ్వతంగా తగ్గడానికి మందుల్లేవు. ఎప్పుడూ నియంత్రణలోనే ఉంచుకుంటుండాలి. అలా చేయకపోతే ప్రాణాలకే ప్రమాదం సంభవిస్తుంది. ప్రస్తుతం శాస్త్రవేత్తలు షుగరు రోగులకు ప్రత్యేకమైన చాక్లెట్ ను తయారు చేశారు. శరీరంలో ఇన్సులిన్ అవసరాలను ఇది తీరుస్తుంది. వీటిని యూఐటీ ఆర్కిటిక్ యూనివర్సిటీ ఆఫ్ నార్వే, యూనివర్శిటీ ఆఫ్ సిడ్నీ లు తయారు చేశాయి. ప్రపంచవ్యాప్తంగా 42.5 కోట్లమంది మధుమేహంతో బాధపడుతున్నట్లు అంచనా. అందులోను భారతదేశంలో రోజురోజుకు వీరి సంఖ్య పెరుగుతోంది. మారుతున్న జీవనశైలితోపాటు మారిపోయిన ఆహారపు అలవాట్లు కూడా మధుమేహం పెరగడానికి కారణమవుతున్నాయి. 42.5 కోట్ల మందిలో 7 కోట్ల మంది ఇన్సులిన్ ఇంజక్షన్లను తీసుకుంటున్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఇన్సులిన్ తీసుకొనే అవసరం లేకుండా మధుమేహం చికిత్సలో తోడ్పడే ఔషధాన్ని తయారు చేశారు. ఇది ఎలా పని చేస్తుందో తెలుసుకుందాం. ఈ చాక్లెట్‌లో మానవ వెంట్రుకల కంటే చిన్న పరిమాణంలో ఉండే నానో క్యారియర్లు ఉంటాయి. శరీరం అవసరమైన సమయంలో ఇన్సులిన్ ను తయారుచేయలేనప్పుడు చాక్లెట్ ఇన్సులిన్ సమతుల్యను పెంచేందుకు తోడ్పడుతుంది. రక్తంలో చక్కెర స్థాయి స్థాయులు పెరిగినప్పుడు, ఆహారాన్ని జీర్ణం చేసే ఎంజైమ్‌లు చురుకుగా మారతాయి. ఇలా మారి ఆ పూతను విచ్ఛిన్నం చేయడంతో అది కరిగిపోయి ఇన్సులిన్ విడుదల చేస్తుంది. తద్వారా అది రక్తం నుంచి చక్కెరను తొలగిస్తుంది. శరీరంలో షుగరు పెరిగితే ఆటోమాటిక్ గా ఇన్సులిన్ ను ఉత్పత్తి చేస్తుంది. దీన్ని డయాబెటిక్ ఎలుకలపై కూడా పరీక్షించారు. వీటిల్లో కూడా సానుకూల పరిణామం కనపడింది. ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేవని పరిశోధకులు వెల్లడించారు. వచ్చే సంవత్సరం దీన్ని మనుషులపై ప్రయోగిస్తారు. అనంతరం రెండు సంవత్సరాల్లో మార్కెట్ లోకి రానున్నాయి.

# టీడీపీ సీనియర్ నాయకుడు మృతి



అనంతపురం బ్యూరో మన జనప్రగతి మర్చి 24:- అనంతపురం జిల్లా పామిడి మండలం సొరకాయలపేట గ్రామంలో టిడిపి సీనియర్ నాయకుడు సాధం సుబ్రమణ్యం (52) రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... సాదం సుబ్రహ్మణ్యం సొరకాయలపేటలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం పామిడి నుండి స్వగ్రామమైన సొరకాయలపేటకు వస్తుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన గల కాలువలో పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన సుబ్రహ్మణ్యంను స్థానికులు గుర్తించి పామిడి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తీసుకువెళ్ళగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. సాదం సుబ్రహ్మణ్యం తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పని చేసేవారు. ఆదివారం గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ గుప్తా, టిడిపి నాయకులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకట శివుడు యాదవ్, ఆలూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం సోదరులు గుమ్మనూరు నారాయణ వారి ఇంటికి వెళ్లి భౌతికకాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మనోధైర్యం నింపి టీడీపీ అండగా ఉంటుందని భరోసాను ఇచ్చారు.

# పోలీస్ స్టేషన్లో మగ్గుతున్న పట్టుబడ్డ వాహనాలు

## వేలంపాట నిర్వహణలో పోలీసుల చోద్యం
## ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖాతార్




ఉరవకొండ మన జనప్రగతి మార్చి 24:- ఉరవకొండ పోలీస్ సర్కిల్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను వేలంపాట నిర్వహించటంలో పోలీసులు చోద్యం చూస్తున్నారు. ఉరవకొండ సర్కిల్ పరిధిలో వందలాది వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. సీజ్ అయిన వాహనాలు ఏళ్ల తరబడి పోలీస్ స్టేషన్ ఆవరణలో మగ్గుతున్నాయి. వేలం పాటల నిర్వహించడంలో పోలీసు అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. పలు దఫాలు జిల్లా ఉన్నతాధికారులు డివిజన్ అధికారులు పోలీస్ స్టేషన్లో తనిఖీ సందర్భంగా ఇక్కడకు వచ్చారు. అధికారుల దృష్టికి పాత్రికేయులు పలు దఫాలు తెచ్చారు. స్పందించిన ఉన్నతాధికారులు స్థానిక అధికారులకు వేలంపాటలు నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చారు. అయినప్పటికీ ఉన్నతాధికారుల ఆదేశాలను వారు పెడచెవిన పెట్టారు. వివిధ కారణాలతో బదిలీపై వెళ్లిన అధికారుల స్థానంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ అధికారి, డివిజన్ స్థాయి అధికారి తక్షణమే స్పందించి బహిరంగ వేలం పాట నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు

# వేముల మండలంలో టిడిపి నుండి వైసీపీలోకి చేరికలు

## వైసిపి నేత ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి నేతృత్వంలో 20 కుటుంబాలు చేరిక



వేముల మన జనప్రగతి మార్చి 24:- వేముల మండల పరిధిలోని నారేపల్లి గ్రామంలో ఉన్నటువంటి స్థానిక భైరావేస్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ఓబుల్ రెడ్డి,నరసింహరెడ్డి,నగెళ్ళ చంద్రారెడ్డి తెలుగుదేశం పార్టీని వీడి వైఎన్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఆదివారం వైఎస్సార్సీపీ నేత మాజీ డిప్యూటీ చైర్మన్ ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి నైతృత్వంలో వారితో దాదాపు పాటు 20 కుటుంబాలు వైఎన్ఆర్సిపి పార్టీ కండువా ధరించారు.అలాగే అదే గ్రామానికి చెందిన భైరావేస్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ సుంకిరెడ్డి కృష్ణారెడ్డి,సుంకిరెడ్డి శ్రీనివాసులురెడ్డి,మురళి మోహన్ రెడ్డి, శివగంగిరెడ్డి,వెంకట కృష్ణారెడ్డితో పాటు వారికి సంబంధించిన అనుచర వర్గం,పలు కుటుంబాలు వైకాపా కండువా ధరించారు.వీరిని ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి సాదరాభిమానంగా పార్టీలోకి ఆహ్వానించారు.కష్టపడి పని చేయాలని పార్టీ గెలుపునకు,సిఎం జగన్ మెజారిటీకీ కృషి చేయాలని సతీష్ రెడ్డి సూచించారు.

# ఘనంగా చవ్వా గోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు



యాడికి మన జనప్రగతి మార్చి 24:- తెలుగుదేశం సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి గారి జన్మదినం సందర్భంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, మాజీ ఎంపిటిసి దడియాల ఆది, గండికోట లక్ష్మణ్, తాంద్ర విక్రమ్, దేరంగుల రాజశేఖర్, మధురాజ్, సెల్ పాయింట్ చాంద్ బాషా, నరసింహులు, సూర్యుడు ఉప్పలపాడు రామకృష్ణ, చౌదరి, కోడూరు నీలకంఠారెడ్డి. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# టిడిపిలో 100 మంది చేరిక



కడప మన జనప్రగతి మార్చి 24:- టిడిపి నాయకులు బండి ప్రభాకర్ ఆద్వర్యంలో ఆదివారం స్థానిక రవీంద్ర నగర్ లో 100 మంది యువకులు, మహిళలు తెలుగు దేశం పార్టీ కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవీ రెడ్డి, ఆపార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసులు రెడ్డి సమక్షంలో చేరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప సిటీ అభివృద్ధి కోసం ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు తాము అధికారంలోకి వచ్చిన 6 నెలల లోపు నగరం లో పెండింగ్ పనులు పూర్తి చేస్తామని చెప్పారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోవర్ధన్ రెడ్డి, డాక్టర్ జిలానీ బాషా, భాగ్యలక్ష్మి,భాను ప్రసాద్, అంజనమ్మ, పర్వీన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు టెన్త్ విద్యార్థులకు తీవ్ర గాయాలు



అనంతపురం బ్యూరో మన జనప్రగతి మర్చి24:- అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం కమలపాడు సమీపంలో శనివారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో ముగ్గురు టెన్త్ విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. కమలపాడుకు చెందిన రవితేజ, అజయ్, నరేష్ కొనకొండ్ల జడ్పీ పాఠశాలలో టెన్త్ పరీక్షలు రాశారు. బైక్లో ముగ్గురు కమలపాడుకు బయలుదేరారు. రోడ్డు పక్కన ఆగి ఉన్న కారును ఢీకొన్నారు. ప్రమాదంలో ముగ్గురూ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు గుంతకల్లు గాయపడినవారిని ఆస్పత్రికి తరలించారు.

# ఇరుసు, రాతిగుండు పోటీలలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు ప్రధానం

## మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు



యాడికి మన జనప్రగతి మార్చి 24 :- శ్రీ శివలక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన రాతి గుండు, ఇరుసు పోటీలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు ప్రధానం చేసిన మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్. ఇరుసు పోటీలో మొదటి విజేత కొండపల్లి శివరాజు బహుమతి 10,000/- రూపాయలు దాత 4వ వార్డ్ మెంబెర్ గుంత తిరుపతి %డ% ఎంపీటీసీ గుంత రామాంజినమ్మ రెండవ విజేత వంకరాజు కాలువ సురేష్ బహుమతి 5,000/- రూపాయలు దాత మేకల రామచంద్ర 3వ వార్డ్ మెంబెర్ మూడవ విజేత గుంతకల్ వీరేష్ బహుమతి 3,000/-రూపాయలు దాత 15వ వార్డ్ సభ్యులు గజ్జి బాలపెద్దయ్య మరియు అలాగే రాతి గుండు పోటీలలో మొదటి విజేత ఉలిందా కొండా మనోహర్ బహుమతి 10,000/- రూపాయలు దాత స్టాంపుల సూరి రెండవ విజేత హైజా లాల్ బాషా బహుమతి 5,000/-రూపాయలు దాత ఫటాను ఫరూక్ మూడవ విజేత గోశానుపల్లి వీరేష్ బహుమతి 3,000/-రూపాయలు దాత మలపాటి సతీష్ నాయుడు గారి చేతుల మీదుగా ప్రధానము చేయడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో, ఆలయ ధర్మకార్త బొంబాయి రామిరెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు, క్రీడాకారులు, ప్రజలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# వారానికి రెండుసార్లు తాగండి.. కొవ్వు మొత్తం కరిగిపోతుంది



ప్రస్తుతం అధిక బరువుతో బాధపడేవారు ఎక్కువయ్యారు. ఎక్కువసేపు కూర్చొని పనిచేయాల్సి వస్తుండటంతో చిన్నవయసులోనే అనారోగ్యానికి గురయ్యేవారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. మారుతున్న జీవనశైలితోపాటు మారిన ఆహారపు అలవాట్లు కూడా బరువు పెరగడానికి కారణమవుతున్నాయి. ఫాస్ట్ ఫుడ్స్ తోపాటు కొవ్వు ఎక్కువగా ఉండే పదార్థాలు నోటికి రుచిగా ఉండటంవల్ల ఎక్కువగా తీసుకుంటుంటారు. ఇలా కూడా సులువుగా చిన్న వయసులోనే బరువు పెరుగుతున్నారు. ప్రయత్నాలు చేసినా ఫలితం మాత్రం కనిపించదు. అయితే ఇంట్లో దొరికే వస్తువులతో తయారుచేసే సులువైన చిట్కా ఒకటి ఉంది. దీన్ని ఎలా తయారు చేసుకోవాలి? ఎప్పుడు తీసుకోవాలి? అనే విషయాలను తెలుసుకుందాం.

మిరియాలు,అంగుళం దాల్చిన చెక్క, చిటికెడు పసుపు, గుప్పెడు పుదీనా ఆకులు,మూడు వెల్లుల్లి రెబ్బలు తీసుకొని వాటిని దంచాలి. పొయ్యి మీద గిన్నె పెట్టి ఒక గ్లాసు నీటిని పోసి వేడి అయిన తర్వాత దంచిన మిశ్రమాన్ని అందులో వేసి ఏడు నిమిషాలు బాగా మరగనివ్వాలి. అనంతరం దాన్ని గోరువెచ్చగా అయ్యేంత వరకు పక్కన పెట్టండి. తర్వాత దాన్ని వడగట్టి ఒక గ్లాసులోకి తీసుకోండి.

రుచి కోసం దీనిలో కొంచెం తేనెను కలుపుకొని తాగాలి. వారానికి రెండుసార్లు లేదంటే మూడుసార్లు దీన్ని తీసుకోవడంవల్ల (ఉదయం సమయంలో తీసుకోవాలి) శరీరంలో, రక్తనాళాల్లో పేరుకుపోయిన కొవ్వు ఒక్క దెబ్బకు కరిగిపోతుంది. రక్తప్రసరణను మెరుగుపరచడంలో దాల్చిన చెక్క ఎంతో తోడ్పడుతుంది. శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ గా మిరియాలు పనిచేస్తాయి. వెల్లుల్లి, పుసుపు కొవ్వుకణాలను విచ్ఛిన్నం చేసి దాన్ని కరిగించడానికి సహాయపడతాయి. అయితే ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి.. బరువు తగ్గుతున్నాంకదా అని ఎక్కువగా తాగడం కూడా ఆరోగ్యానికి హానికరమవుతుంది. వారానికి రెండుసార్లు తాగితే సరిపోతుంది.